న్యూస్‌రీల్

దివ్యాంగుల క్యాంపు సందర్శించిన ఆర్డీవో



దివ్యాంగుడిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డీవో శ్యామలాదేవి

బెల్లంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని హన్మాన్ మందిర్‌లో నిర్వహిస్తున్న ఉచిత కృత్రిమ కాళ్లు, చేతుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆర్డీవో శ్యామలాదేవి సందర్శించారు. మార్వాడీ యువమంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాంపునకు వెళ్లి అవయవాలు కోల్పోయిన దివ్యాంగులకు అందిస్తున్న కృత్రిమకాళ్లు, చేతులను పరిశీలించారు. దివ్యాంగులతో ప్రత్యేకంగా మాట్లాడి మనోధైర్యం కల్పించారు. మానసికంగా కృంగిపోవద్దని, ధైర్యంతో ముందడుగు వేయాలని ఆర్డీవో సూచించారు. కార్యక్రమంలో మార్వాడీ యువమంచ్ పట్టణ అధ్యక్షుడు అజయ్‌కుమార్ లోయ, ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ సోని, సభ్యులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

చెన్నూర్: పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో గల శ్రీహరిహరసుత అయ్యప్ప స్వామి ఆలయంలో వచ్చే నెల 2నుంచి 4 వరకు విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్యస్వామి, పార్వతీదేవి, నందీశ్వరుడు విగ్రహాలతో పాటు దివ్య పదునెట్టాంబడి పునఃప్రతిష్ఠాపన పూజలను నిర్వహిస్తున్నట్లు అయ్యప్పస్వామి సేవా సమితి సభ్యులు తెలిపారు. 2న ఉదయం గోపూజ ఆలయ ప్రదక్షిణ, గణపతి పూజ, సాయంత్రం 5గంటలకు ఉత్తర వాహిని గోదావరి తీర్థంతో స్వామి శుద్ధి కార్యక్రమం, 3న ఉదయం 8గంటలకు నిత్య పూజలు, హోమాలు, 4న ఉదయం 8గంటల నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం 7గంటలకు మహా పడిపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

'ఎస్‌డీఎల్ ఆపరేటర్లకు అన్యాయం'

శ్రీరాంపూర్: స్వాతంత్ర్య, గణతంత్ర, సింగరేణి ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఉత్తమ కార్మికులను ఎంపిక చేసే విధానంలో అధికారులు ఎస్‌డీఎల్ ఆపరేటర్లను విస్మరించి అన్యాయం చేస్తున్నారని ఏఐటీయూసీ ఆర్కే 7గని ఫిట్ సెక్రెటరీ ఎం.సారయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫేస్ వర్కింగ్‌లో ఎస్‌డీఎల్ ఆపరేటర్ల పాత్ర ఎంతో ఉంటుందని, వారు బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తారని కానీ అలాంటి వారిని ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేయకుండా, గుర్తింపు సంఘం నాయకులు వారికి అనుకూలంగా ఉండే వారిని రికమండ్ చేయడం, దానికి అధికారులు అంగీకరించడం సరికాదని, ఈ జనవరి 26న రోజైన ఎస్‌డీఎల్ ఆపరేటర్లను గుర్తించాలని డిమాండ్ చేశారు.

108వాహనం ఏర్పాటు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న యువకులు

భీమారం: మండల కేంద్రంలో 108ను ఏర్పాటు చేయాలని శ్రీ చైతన్యసేవాసమితి ఆధ్వర్యంలో యువకులు మంగళవారం మండల పరిషత్ కార్యాలయానికి ఊరేగింపుగా వెళ్లి ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కొత్తగా మండల కేంద్రంగా ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నెలకొల్పి, కేవలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని సేవాసమితి అధ్యక్షులు రాపల్లి రాజన్న పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేందుకు చెన్నూరు లేదా జైపూర్ అంబులెన్స్ వచ్చేదాకా వేచి చూడాల్సివస్తోందని వాపోయారు. వెంటనే 108 ఏర్పాటు చేయాలని కోరారు. ఇందులో యువకులు రవీందర్, మెండె మల్లేశ్, కొక్కుల నరేష్ పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన



మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల పట్టణంలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో బాషాపండితులకు కూడా అవకాశం కల్పించాలని కోరుతూ మంగళవారం పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. దశలవారీ ఆందోళనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిరసన చేపట్టినట్లు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణచారి తెలిపారు.
లక్సెట్టిపేట: మండలంలోని భాషా పండితులు, పీఈటీలు మంగళవారం స్థానిక క్లబ్ రోడ్ పాఠశాలలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వసంత, సుజాత, రామ్మోహన్ రెడ్డి, మాయా పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

- ఊరూరా ర్యాలీలు
- అవగాహన కల్పించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పాఠశాలల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కల్పించారు. 'ఆడపిల్లను పుట్టనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం' నినాదాలు చేశారు.



మంచిర్యాలటౌన్: వనితా వాక్కు ఆధ్వర్యంలో బాలికా దినోత్సవ వేడుకలు

తాండూర్: మండల కేంద్రంలో బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కిష్టంపేటలోని విద్యాభారతి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాల నుంచి ఐబీ కేంద్రం వరకు ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాభారతి విద్యాసంస్థల డైరెక్టర్ సురభి శరత్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
భీమారం: మండల కేంద్రంలోని ఇప్పలబొగుడ ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలిక దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు.
బెల్లంపల్లిరూరల్: మండలంలోని తాళ్లగురిజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, సర్పంచ్ రంజిత, ప్రధానోపాధ్యాయురాలు విజయ, అంగన్‌వాడీ టీచర్ కృపారేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దండేపల్లి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బాలికల హక్కులు, చట్టాలు, బాధ్యతలు గురించి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, హెచ్‌ఎం వరలక్ష్మి, ఎస్వో మంజుల వివరించారు.
రామకృష్ణాపూర్: జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంటర్ ఫర్ లీగల్ ఎయిడ్ అండ్ సోషల్ అవేర్నెస్ ఆధ్వర్యంలో బాలికల హక్కులపై పట్టణంలో అవగాహన కల్పించారు. బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి వారి సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదలపై దృష్టి సారించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ మోతె రాజలింగు, నందిపాటి రాజు, మునీర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.
మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలో వనితా వాక్కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన, ఉపన్యాస, నృత్య నాటక పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఫౌండర్ వేణు, డైరెక్టర్ కవిత, సునిత, సుమన చైతన్య, సభ్యులు పాల్గొన్నారు.



ముగ్గులతో 'చిత్రం'..!

చెన్నూర్: పట్టణంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ముగ్గులతో బాలిక చిత్రాన్ని వేశారు. విద్యార్థినుల సృజనాత్మకతను ప్రిన్సిపాల్ సుమలతతో పాటు ఉపాధ్యాయినులు అభినందించారు.



రామకృష్ణాపూర్: అవగాహన కల్పిస్తున్న సభ్యులు



దండేపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న బాలికలు



భీమారంలో వేడుకల్లో చిన్నారులు



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ జ్యోతి



ఆకట్టుకున్న బొమ్మల కొలువు



శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ బంగ్లా ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బొమ్మల కొలువు ఆకట్టుకుంది. ఏరియా సేవా అధ్యక్షురాలు రాధాకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్(పా, ఆపరేషన్) ఎస్ చంద్రశేఖర్ సతీమణి పల్లవి హాజరయ్యారు. మణి దీపంలో అమ్మవారి సెట్టింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు రాధాకుమారితో పాటు లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి సరికొత్త న్యూగ్రాండ్ ఐ10 నియస్

మంచిర్యాలటౌన్: ప్రముఖ కార్ల తయారీ సంస్థ హ్యుందాయ్ మోటార్ ఇండియా వారి న్యూ గ్రాండ్ ఐ10 నియస్, ఔరా కొత్త వర్షెన్‌ను మంచిర్యాల పట్టణంలోని ప్రకాశ్ హ్యుందాయ్ షోరూంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గుర్రం వివేకానంద రెడ్డి, హీల్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌కిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన కారును ఏలేటి రోహిత్ రెడ్డికి అందజేశారు. షోరూం సీఈవో నల్ల ప్రతిహాస్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా హ్యాచ్ బ్యాక్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సరికొత్త మోడల్‌ను హ్యుందాయ్ మోటార్ ఇండియా గ్రాండ్ ఐ10 నియాస్‌ను భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మార్కెట్‌లో ఐ10 నియాస్ ఎక్స్ షోరూం ప్రారంభ ధర రూ.5.68లక్షలు, కొత్త ధర రూ.6.29లక్షలు ఉంటుందన్నారు. వీటి కోసం ప్రారంభ మొత్తంలో రూ.11,000తో బుకింగ్ ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో షోరూమ్ మేనేజర్ రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



కారును ఆవిష్కరిస్తున్న ఎంవీఐ వివేకానంద రెడ్డి, డాక్టర్ రాజ్ కిరణ్

అనాథ పిల్లలను ఆదరించాలి

భీమారం: అనాథ పిల్లలను ప్రతిఒక్కరూ ఆదరించాలని తహసీల్దార్ వాసంతి కోరారు. బాలవికాస ఆధ్వర్యంలో మంగళవారం సీఎస్ఐ చర్చి ఆవరణలో అనాథ పిల్లల జన్మదిన వేడుకలను నిర్వహించారు. తల్లిదండ్రులు లేనివారిని బాలవికాస సంస్థ దత్తత తీసుకొని, వారికి చదువులు నేర్పి, ఉన్నత స్థాయికి తీసికెళ్లడం అభినందనీయమన్నారు. 23మంది అనాథ పిల్లలకు రూ.43వేలు స్కాలర్ షిప్‌లు, దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో బాలవికాస సేవా సంస్థ అధ్యక్షుడు జిమో, చర్చ్ ఫాదర్ జ్యోబి మాధ్యుట్, ఎస్సై సుధాకర్‌తో పాటు బాలవికాస మహిళలు పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న అధికారులు

సద్వినియోగం చేసుకోవాలి

బెల్లంపల్లిరూరల్: కంటి వెలుగు వైద్య శిబిరాలను గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మండలంలోని గురిజాల గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంటి పరీక్షలు చేపడుతున్న తీరును పర్యవేక్షిస్తూ శిబిరంలో కల్పిస్తున్న సౌకర్యాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్‌లు రంజిత, అశోక్, రాయమల్లు, ఎంపీటీసీ శకుంతల, తాళ్లగురిజాల పీహెచ్‌సీ వైద్యాధికారి అనీష్, వైద్యాధికారిణి అలేఖ్య, హెచ్‌ఈవో సమ్మయ్య, నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
దండేపల్లి: మండలంలోని చింతపల్లిలో 'కంటి వెలుగు' శిబిరాన్ని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు.
కోటపల్లి: 'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మంత్రి సురేఖా తెలిపారు. సుపాక గ్రామంలో 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.
జైపూర్: మండలంలోని ఇందారంలో 'కంటి వెలుగు'ను జెడ్పీటీసీ మేడి సునిత ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజుల, వైఎస్‌ఎంపీపీ పెద్దపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



దండేపల్లి: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



లక్సెట్టిపేట: వేడుకల్లో భక్తులు



జిల్లా కేంద్రంలో నివాళులర్పిస్తున్న సభ్యులు



దండేపల్లి: మార్కండేయ ఆలయంలో పూజలు

మార్కండేయ జయంతి

దండేపల్లి/లక్సెట్టిపేట/పాతమంచిర్యాల/జైపూర్/నస్పూర్/మందమర్రిరూరల్: పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ మార్కండేయస్వామి జయంతిని జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీలో, దండేపల్లి, లక్సెట్టిపేట, మందమర్రి మండలాల్లో మార్కండేయస్వామి ఆలయాల్లో పద్మశాలీ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దండేపల్లిలో సంఘం పట్టణాధ్యక్షుడు శంకర్ జెండా ఆవిష్కరించారు. నస్పూర్‌లో గాయత్రి హోమం నిర్వహించారు. కార్యక్రమాల్లో అర్చకుడు బ్రహ్మచారి, లక్సెట్టిపేట మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, కౌన్సిలర్లు ఉమాకిరణ్, చెల్ల నాగభూషణం, కోఆప్షన్ సభ్యులు నూనె ప్రవీణ్, జిల్లా కేంద్రంలో గజెల్లి వెంకటయ్య, జంజిరాల నారాయణ, ఆడిచర్ల రాజేశం, డాక్టర్ జ్యోతి, బూర్ల జ్ఞానీ, శ్యామ్, దామోదర్, రాజు, మల్లేషం,మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా క్వాలిటీ జీఎం అల్లి రాజేశ్వర్, ఎస్‌టీపీపీ మేనేజర్ సబ్బని లక్ష్మణ్, పద్మశాలీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

భీమిని: ఆటల్లో గెలుపు, ఓటములు సహజమని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. కన్నెపల్లి మండల కేంద్రంలో జెడ్పీటీసీ కొటారపు సత్యనారాయణ తల్లి గంగమ్మ జ్ఞాపకార్థంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ఆయన హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. నియోజకవర్గం నుంచి సుమారు 60టీమ్‌లు పాల్గొనగా కల్వాడ టీమ్ ప్రథమ బహుమతి సాధించగా రూ.20 వేల నగదుతో పాటు ట్రోఫీ అందజేశారు. రెండో స్థానంలో కన్నెపల్లి టీమ్ నిలువగా రూ.10వేల నగదుతో పాటు ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బోనగిరి నిరంజన్‌గుప్తా, దహెగాం, కన్నెపల్లి జెడ్పీటీసీలు శ్రీరామరావు, సత్యనారాయణ, సర్పంచ్ పుల్లూరి సురేఖ, ఎంపీటీసీ భారతి, ఏసీపీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బాధిత కుటుంబానికి పరామర్శ
భీమిని: మల్లీడి గ్రామానికి చెందిన గుర్రాల గిరి ట్రాక్టర్ బోల్తాపడి మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి భరోసానిచ్చారు.

సీపీఐని బలోపేతం చేయాలి

జన్నారం: ప్రజల పక్షాన ఉండి పోరాడుతున్న సీపీఐ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని, ఇందుకు తగిన ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేని శంకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో పలువురు యువకులు మంగళవారం పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మండల కన్వీనర్‌గా మామిడి విజయ్‌ని నియమించారు.

తీర్మానం చేయాలని వినతి
పాతమంచిర్యాల: శాలివాహన గ్రీన్ ఎనర్జి పవర్ ప్లాంట్ పీపీఏ(పవర్ పర్చేజ్ అగ్రిమెంటు)పెంపు కోసం మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేసి ప్లాంట్‌లో పని చేసే కార్మికులను ఆదుకోవాలని శాలివాహన గ్రీన్ఎనర్జి పవర్‌ప్లాంట్ కార్మికులు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కార్మికులు మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పెంట రాజయ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు.
పోస్టర్ ఆవిష్కరణ
తాండూర్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ నెల 29న సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎస్‌సీసీ డబ్ల్యూ యూనియన్-ఇఫ్టూ) రాష్ట్ర 7వ మహాసభలు జరగనున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మాదారం టౌన్‌షిప్‌లో మంగళవారం కాంట్రాక్టు కార్మికులతో మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు.
బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి
జైపూర్: గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు చల్ల విశ్వంభర్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు చేగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండల వ్యాప్తంగా బీజేవైఎం కార్య నిర్వహణ కార్యక్రమాలు చేపడుతూ ప్రజాసమస్యలపై పోరాడాలన్నారు.

సంక్షిప్త వార్తలు

కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకుడు
నస్పూర్: మాజీ ఎంఎల్‌సీ, ఏఐసీసీ సభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు నివాసంలో మంగళవారం పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు పడాల సంజీవ్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రేంసాగర్‌రావు సంజీవ్‌గౌడ్‌కి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి
బెల్లంపల్లి: అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆ పార్టీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి అమానుల్లాఖాన్ తెలిపారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ, వార్డు స్థాయిల్లో నిర్దేశించిన ప్రకారం సభ్యత్వాన్ని శ్రేణులు పూర్తి చేయాలని సూచించారు.
'అనుమతులు లేకుండా కట్టడాలు చేపట్టొద్దు'
నస్పూర్: మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా కట్టడాలు చేపట్టరాదని మున్సిపల్ కమిషనర్ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.
జిల్లా అధ్యక్షుని ఎన్నిక
పాతమంచిర్యాల: మాదిగ రాజకీయపోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా మంచిర్యాల పట్టణానికి చెందిన సిరికొండ బోస్‌ను ఎన్నుకున్నట్లు మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎన్ రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.
పంటల సాగుపై అవగాహన
చెన్నూర్‌రూరల్: మండలంలోని నారాయణపూర్, ఆముదాలపల్లి గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పంటల సాగుపై ఏవో కవిత రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ పాం సాగు ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు.
అక్షరాభ్యాసం
లక్సెట్టిపేట: ఈ నెల 26వ తేదీన మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేపించాలనుకునే తల్లిదండ్రులు వారి వివరాలను పాఠశాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్



వేమనపల్లి: ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీవో



నందులపల్లిలో అవగాహన



నస్పూర్: అవగాహన కల్పిస్తున్న కమిషనర్



కోటపల్లి: అవగాహన కల్పిస్తున్న డీఆర్‌డీవో

'తడి-పొడి' చెత్తపై అవగాహన

బెల్లంపల్లి/దండేపల్లి/మందమర్రిరూరల్/వేమనపల్లి/చెన్నూర్‌రూరల్/కోటపల్లి/జన్నారం/నెన్నెల/నస్పూర్/ రామకృష్ణాపూర్: జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పాఠశాలల్లో విద్యార్థులకు 'తడి-పొడి' చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటిలో 'తడి-పొడి' చెత్తను ఇష్టారీతిగా పడేయకుండా బుట్టలో వేసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జన్నారం: కలమడుగులో....



దండేపల్లి: అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



రామకృష్ణాపూర్‌లో....



కిష్టంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..



బెల్లంపల్లి: మాట్లాడుతున్న కమిషనర్